www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 18, సెప్టెంబర్ 2025 | పేజీలు 4

మోదీ లాంటి నాయకుడు ఉంటే

## దేశం సురక్షితం

2



# మహేశ్‌కుమార్ గౌడ్ నాయకత్వంలో

# కాంగ్రెస్‌కు కొత్త శక్తి

## పార్టీ బలోపేతానికి చేసిన కృషి అభినందనీయం..

- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం
- ఝూన్సీ, యశస్విని రెడ్డి
- మహేష్ కుమార్ గౌడ్ ససన్మానం



పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-సెప్టెంబర్ 17:

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్ ఏడాది పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన సత్కారం జరుగింది. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝూన్సి రాజేందర్‌రెడ్డి హైదరాబాద్‌లో వారి స్వగృహంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, పెద్దఎత్తున కార్యకర్తలు హాజరై ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించారు. మిగతా 2లో..



# పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



- ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వనపర్తి జిల్లాలోని ఐడిఓసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయనకు పోలీస్ శాఖ ద్వారా ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాలపై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ మిగతా 2లో..



## రైతులంటే అంత అలుసా?

2

- పెబ్బేరు ఎలక్ట్రిసిటీ ఏఈ పై ఎమ్మెల్యే ఆగ్రహం



# రైతులంటే అంత అలుసా?

- పెబ్బేరు ఎలక్ట్రిసిటీ ఏఈ పై ఎమ్మెల్యే ఆగ్రహం

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్): ట్రాన్స్ఫార్మర్ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల పంటలు ఎండిపోతున్నాయని వారికి త్వరగా ట్రాన్స్ఫార్మర్లు ఇవ్వాలని స్వయంగా తాను సిఫారసు చేసినా పట్టింపు లేని మీ సేవలు మాకు అవసరం లేదంటూ ఎమ్మెల్యే మేఘారెడ్డి పెబ్బేరు ఎలక్ట్రిసిటీ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరేడు నెలల క్రితం మండలంలోని తిప్పాయిపల్లి, గుమ్మడం గ్రామాలకు చెందిన ఇద్దరు రైతులు తమ పంటలు ఎండిపోతున్నాయని ట్రాన్స్ఫార్మర్ల కోసం డీడీలు తీసి ఎమ్మెల్యేతో సిఫారసు చేయించుకుని ఏఈకి లెటర్స్ ఇచ్చినప్పటికీ ట్రాన్స్ఫార్మర్లు ఇవ్వకుండా రైతులను తమ కార్యాలయం చుట్టూ తిప్పుకోవడంతో సదరు రైతులు బుధవారం ఎమ్మెల్యేను కలిసి తమ గోడు వినిపించారు. వెంటనే చలించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎలక్ట్రిసిటీ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డికి ఫోన్ చేసి మీరు ఎక్కడున్నా సాయంత్రం వరకు తనను కలవాలని లేదంటే మీ దారి చూసుకోవచ్చు అంటూ మండిపడ్డారు. ట్రాన్స్ఫార్మర్ల కోసం రైతులు ఏఈ దగ్గరికి వెళితే ప్రధానమంత్రి మోడీ నుండి ఫోన్ చేయించిన మీకు సత్వరమే ట్రాన్స్ఫార్మర్లు ఇవ్వనంటూ అవహేళన చేయడంతో వారు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. రైతుల విజ్ఞప్తికి ఎమ్మెల్యే చలించిపోయి వెంటనే ఫోన్ చేసి రైతులంటే నీకు అంత అలుసుగా కనిపించారా అంటూ గట్టిగా మందలించారు. రైతు శ్రేయసే ప్రభుత్వ లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుంటే మీలాంటి అధికారుల వల్ల తమకు నష్టం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం యాపర్లలో ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసీడింగులు ఇవ్వాలని గ్రామస్తులు కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అలాగే గుమ్మడం గ్రామంలో సింగిల్ విండో కార్యాలయం ఏర్పాటు చేయాలని యాపర్ల లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తేగ సానుకూలంగా స్పందించి వెంటనే మంజూరయ్యేటట్లు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, యాపర్ల రామ్ రెడ్డి, రంజిత్ కుమార్, గుమ్మడం రామ్ రెడ్డి సంతోష్ రెడ్డి, సుధాకర్, బీసన్న, రైతులు వడ్డే నరసింహ, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన సంగారెడ్డి బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి, (ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 17: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయం లో జాతీయ జెండా ను ఆవిష్కరించిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సేవ పక్వాడ్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్బంగా బీజేపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మాణిక్ రావు, రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నర్సింహా రెడ్, పవన్ డి,సీనియర్ నాయకులు రాములు, బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్, రాష్ట్ర నాయకులు నరేన్ జిల్లా కార్యదర్శులు భూమయ్య, శంషాబాద్ రాజు మండల అధ్యక్షులు వాసు, విజయ్, ఆదిత్య వివిధ మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.





## మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో

# కాంగ్రెస్‌కు కొత్త శక్తి

(మొదటి పేజీ తరువాయి)

**పార్టీ బలోపేతానికి కృషి..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, మహేష్ గౌడ్ గత ఏడాదిలో పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకున్న చర్యలు అభినం దనీయమని పేర్కొన్నారు. "అన్ని వర్గాల నాయకుల ను కలుపుకుంటూ, సమన్వయం చేస్తూ, కాంగ్రెస్ ను గెలుపు దిశగా నడిపించడం ఆయన ప్రత్యేకత. రాబోయే ఎన్నికల్లో ఆయన నాయకత్వం పార్టీ విజయానికి కీలకం అవుతుంది" అని స్పష్టం చేశారు. అంతేకాక, ప్రజల సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి పోరాడుతున్న తపన ప్రతి కార్యకర్తకు ప్రేరణనిస్తోందన్నారు.

**కొత్త ఉత్సాహం.. కింది స్థాయి కార్యకర్తలకు గౌరవం..**

టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహేష్ గౌడ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహం, జోష్ నెలకొన్నదని తెలిపారు. "జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఆయన అందరినీ సమానంగా నడిపించడం విశేషం. ముఖ్యంగా కింది స్థాయి కార్యకర్తలకు తగిన గౌరవం ఇస్తూ వారిని ముందుకు నడిపించడంలో ఆయన చూపుతున్న తపన ప్రశంసనీయం. ఇదే కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే శక్తి" అని అభిప్రాయపడ్డారు.

**కార్యకర్తల విశ్వాసానికి ప్రతీక..**

ఈ సత్కార కార్యక్రమం మహేష్ గౌడ్ నాయకత్వంపై కాంగ్రెస్ కార్యకర్తల్లో నెలకొన్న నమ్మకాన్ని ప్రతిబింబించింది. గత ఏడాదిలో ఆయన ప్రదర్శించిన క్రమశిక్షణ, సమన్వయం, ప్రజా సమస్యలపై పోరాటం-ఇవన్నీ ఆయనను పార్టీకి కేంద్ర బిందువుగా నిలబెట్టాయి.

**భవిష్యత్‌లో కాంగ్రెస్ పునరుజ్జీవనం..**

పార్టీ కార్యకర్తల విశ్వాసాన్ని మరింత పెంచుతూ, ప్రజా సమస్యలపై కఠినంగా పోరాడుతూ, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పునరుజ్జీవనానికి మహేష్ గౌడ్ నాయకత్వం ముఖ్యపాత్ర పోషిస్తుందని నేతలు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, వ నపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సం స్థలు యాదయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, డీఎస్పీ వెంకటేశ్వర రావు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చరిత్రలో 1948 సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉందన్నారు. 78 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ ప్రాంతం భారతదేశంలో అంతర్భాగమ యిందన్నారు. రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందని, అందుకే ఈ రోజున తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నా మన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 555 సంస్థానాలు ఇండియన్ యునియన్ లో కలవగా, హైదరాబాద్ సంస్థానం మాత్రం స్వతంత్ర రాజ్యాంగ ఉండేందుకు నిర్ణయం చుకుందన్నారు. ఈ ప్రాంత ప్రజల మేరకు భారత ప్రభుత్వం "ఆపరేషన్ పోలో" చర్య ద్వారా సెప్టెంబర్ 17, 1948న తెలంగాణ ప్రాంతాన్ని ఇండియన్ యూనియన్ లో భాగం చేసింద న్నారు. ఈ నేపధ్యంలో తెలంగాణలో ప్రజా పాలన దినోత్సవ వేడుకను ఘనంగా జరుపు కుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందని ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నదన్నారు.



# మోదీ లాంటి నాయకుడు ఉంటే దేశం సురక్షితం

- ప్రధాన మంత్రి మోదీ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలి
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్

పెద్దవంగర, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-సెప్టెంబర్ 17: బీజేపీ పెద్దవంగర మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కట్కోజు భాస్కరాచారి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉ పాధ్యక్షులు రంగు రాము గౌడ్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి న రేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మోదీ లాంటి నాయకులు ఇంకా 75 సంవత్సరాలు దే శాన్ని పరిపాలిస్తే దేశం సురక్షితంగా, ప్రజలు సుభిక్షంగా ఉంటారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని అందరి ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు. తరువాత ప్రధాన మంత్రి మోదీ జన్మదినోత్సవం సందర్భంగా పెద్దవంగర మండల కేంద్రం లో, పెద్దవంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప్పరగూడెం ప్రాథ మిక పాఠశాల, అవతాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్య క్షుడు బొమ్మెరబోయిన సుధాకర్, బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడు మెరుగు సందీప్ కుమార్, నాయకులు శంకర్, ప్రసాద్, శ్రీకాంత్, శ్రీను, బాలు, అన్వేష్, సాయి, గణేష్ పాల్గొన్నారు.



# చేతివృత్తులకు ఆద్యుడు భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ



**-ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని చెప్పారు. హిందూ పురాణాల ప్రకారం ఋగ్వేదంలో, కృష్ణ యజుర్వేదంలో సృష్టి కర్తగా విశ్వకర్మను పరిగణిస్తారని చెప్పారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా అధికారులు, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోషకాహారంపై అంగన్వాడీ టీచర్లకు అవగాహన సదస్సు

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు సెప్టెంబర్ 17

పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి దోహదపడుతుందని సిడిపిఓ కే. కమలాదేవి తెలిపారు. డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్ లో తొర్రూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు పోషణ్ బీ %-%పఢాయి బీ పేరిట కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమం బుధవారం కొనసాగింది. పోషణ మాసోత్సవాల్లో భాగంగా అంగన్వాడీ టీచర్లకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఏయే కూరగాయలు, ఆకుకూరల్లో పోషకాలు లభిస్తాయో వివరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ.... చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతం, బాలామృతం ప్లస్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఫైబర్, కాల్షియం కలిగిన సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు, పప్పు, కొవ్వు పదార్థం కలిగిన గుడ్లు, మాంసాహారం, పాలు, పెరుగు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవోలు సంకీర్తన, విజయలక్ష్మి, సూపర్వైజర్లు మల్లీశ్వరి, శ్రీదేవి గౌసియా, జలగం సునీత, శోభ, నాగమణి, సమన్వయకర్త నడిగడ్డ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత దేశాభివృద్ధిలో కీలకం పాత్ర

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు సెప్టెంబర్ 17




దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బిందు మాధురి అన్నారు. మేరా యువభారత్ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు ప్రధాని మోడీ జన్మదినాన్ని, సమరయోధుల జన్మదినాలను పురస్కరించుకొని బుధవారం తొర్రూరు తో పాటు పలు ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. దాంతోపాటు జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో వికాస్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. మేరా యువ భారత్ జిల్లా సమన్వయకర్త బానోతు వీరన్న నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపాల్ బిందు మాధురి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం ముఖ్యమని తెలిపారు. క్లీన్ ఇండియా, గ్రీన్ ఇండియా అనే నినాదం అందిపుచ్చుకొని పరిసరాల పరిశుభ్రత కు పాటుపడాలని కోరారు. వీరన్న నాయక్ మాట్లాడుతూ... దేశంలో 35 శాతం యువత ఉన్నారని, యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యాదలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వనపర్తిలో క్రీడల పాఠశాలకు గ్రీన్ సిగ్నల్

**-సీఎం రేవంత్ రెడ్డి, క్రీడల మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లాలో క్రీడల పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ల ద్వారా గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు.విద్యాపర్తిగా పేరుపొందిన వనపర్తికి క్రీడా పాఠశాల రావడంతో ఇకనుంచి క్రీడాపర్తిగా కూడా పేరు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డికి తాము సంయుక్తంగా వనపర్తి జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు, మంత్రి వాకిటి శ్రీహరిలు పరిపాలన అనుమతులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని శ్రీనివాసపురం శివారు 55వ సర్వేనెంబర్ లో 25 ఎకరాలలో నిర్మించే క్రీడా పాఠశాల భవనానికి మొదటి విడతగా 57 కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. పాఠశాల నిర్మాణం జరిగే లోపు నర్సింగాయపల్లి పీజీ కళాశాల ఆడిటోరియంలో ప్రస్తుతం పాఠశాలను తాత్కాలికంగా కొనసాగనుందని ఆయన తెలిపారు. పాఠశాల మంజూరు కి సహకరించిన ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## తాజ్ కృష్ణ హోటల్‌లో బీసీల పార్టీకి అంకురార్పణ

**-తీన్మార్ మల్లన్న నుంచి ఆహ్వానం అందుకున్న సతీష్ యాదవ్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: రాష్ట్రంలో ప్రముఖ జర్నలిస్టుగా పేరుగాంచిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) బుధవారం హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ లో బీసీల పార్టీకి అంకురార్పణ జరిపారని వనపర్తి అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ తెలిపారు. తీన్మార్ మల్లన్న ఆహ్వానం మేరకు అఖిలపక్ష ఐక్యవేదిక తరపున హాజరై తమ సంఘీభావం ప్రకటించినట్లు ఆయన తెలిపారు. తీన్మార్ మల్లన్న నేతృత్వంలో కొనసాగుతున్న బీసీ జేఏసీ సంస్థను రాజకీయ పార్టీగా మార్పు చేస్తూ బీసీల పార్టీగా ప్రకటించిన ఆయన నిర్ణయాన్ని రాష్ట్ర బీసీ సమాజం సంఘీభావం తెలిపిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు విజయ్ యాదవ్, మాధవ సేవే మాధవ సేవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సాగర్, బాబురావు, మోహన్ రావు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫోకస్ న్యూస్ సెప్టెంబర్ 17.



పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం మరియు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలనుహోటెట్టణ పార్టీ అధ్యక్షురాలుహొ ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిఘనంగా జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కోవూరి సంగమేశ్వర్. తోట చంద్రశేఖర్. శ్రీశైలం యాదవ్. శ్రీనివాస్.హొ ఉషన్నగారి శ్రీశైలం శ్రీకాంత్ రాజ్. శివలింగం. భవాని ప్రసాద్ యాదవ్. ధారా రాజేష్. ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ విజయ శంకర్, డాక్టర్ సత్యనారాయణ , డాక్టర్ నారాయణరెడ్డి, డాక్టర్ జాకీర్ హుస్సేన్ , ఆస్పత్రికి సిబ్బంది తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు .

## ప్రభుత్వ ప్రవేట్ స్కూల్ నిర్వహణలో సెల్ఫోన్ వాడకం నిషేదించాలి : హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు

మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు సెప్టెంబర్ 17

అదనపు కలెక్టర్ లెనిన్ వత్స టోఫో కు వినతి పత్రాన్ని సమర్పించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ బుధవారం జిల్లా కలెక్టర్ ఆఫీసులో హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లెనిన్ కలిసి ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రభుత్వ ప్రైవేట్ స్కూల్లో నిర్వాహణలో భాగంగా టీచర్స్కు సెల్ఫోన్ వాడకాన్ని నిషేధించి ప్రధాన ఉపాధ్యాయుడు గదిలో సెల్ఫోన్ పెట్టి పాఠాలు విద్యార్థులకు నేర్పాలని అన్నారు. ఎందుకంటే ఉపాధ్యాయుడు మార్గదర్శకత్వంగా ఉన్నప్పుడు మాత్రమే పిల్లలు పాటిస్తారని సెల్ఫోన్ వాడటం వల్ల పిల్లలు దానికి ఎట్రాక్ట్ అవుతున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో జిల్లా అమలు చేసి రాష్ట్రంలో ఆదర్శంగా జిల్లా కావాలని అదనపు కలెక్టర్ లెనిన్ కోరారు. దానికి వారు స్పందించి వెంటనే అమలు చేస్తామని తెలిపారు.



## అయ్యప్పు రెడ్డి మెమోరియల్ నగదు ప్రోత్సాహం

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన ప్రసన్న కుమార్ రెడ్డి అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ (ఏసీటీవో) గా హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తూ తన తండ్రి స్వర్గీయ అయ్యప్పు రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ తరపున నగదు ప్రోత్సాహం అందజేశారు. పెద్దమందడి జెడ్పి హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థిని సూర భవ్య క్వాంటం ఏజ్ బిగిన్ అంశంపై గైడ్ టీచర్ సాయి చందర్ రెడ్డి నేతృత్వంలో సెమినార్ లో పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ప్రతిభ చాటింది. అనంతరం రాష్ట్రస్థాయి సెమినార్ కు జిల్లా నుండి ఎంపిక కాగా నేడు (గురువారం) రాష్ట్ర స్థాయిలో జరిగే సెమినార్ కు వెళ్తుండడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతన్న సూచన మేరకు ప్రసన్న కుమార్ రెడ్డి నగదు ప్రోత్సాహకాన్ని పంపించారు. ఈ నేపథ్యంలో బుధవారం నాడు పాఠశాలలో ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతన్న తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి తమ పాఠశాలకు, జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలని కోరారు.

## సత్యసాయి మందిరంలో ఈఎన్ టి సేవలు

**-చెవి నొప్పి, వినికిడి సమస్య, చెవిలో చీము, చెవిలో శబ్దం నివారణకు ప్రత్యేక చికిత్సలు**

**-సత్యసాయి సేవా సమితి చైర్మన్ రమేష్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లా కేంద్రంలోని సత్యసాయి బాబా మందిరం (బావాజీ మఠం) లో ఆదివారం (ఈ నెల 21) నాడు ఈ ఎన్ టి వైద్యుల బృందం ప్రత్యేక చికిత్సలు చేయనున్నట్లు శ్రీ సత్య సాయి సేవ సమితి చైర్మన్ రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సొసైటీ టు ఎయిడ్ ద హియరింగ్ ఇం పెయిరెడ్ (సాహి) సంస్థ నేతృత్వంలో నిర్వహించే చెవిలో నొప్పి, వినికిడి సమస్య, చెవిలో చీము కారడం, చెవిలో శబ్దం రావడం, శ్రవణ లోపాలు, జాగ్రత్తలతో పాటు నివారణలు, ధ్వని కాలుష్యం గురించి అవగాహన పేదలకు ఉచితంగా చెవి మిషన్లు, శస్త్ర చికిత్స కు కావలసిన సహాయాన్ని సమకూర్చడం వంటివి చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. 15 సంవత్సరాల లోపు వారందరూ గురువారం లోగా తమ పేర్లను నమోదు చేయించుకుంటే ఆదివారం నాడు ఉదయం 10 గంటల నుంచి మూడు గంటల వరకు ప్రత్యేక వైద్యుల బృందం చికిత్సలు అందిస్తుందని ఆయన తెలిపారు. పైన పేర్కొన్న సమస్యల వారు సత్య సాయి మందిరంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

# స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటది

**-ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ప్రతి ఇంటిలో స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన స్వాస్థ్ నారి' సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.

బుధవారం ఘనపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాస్థ్ నారి సశక్త్ పరివార్ వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ అభియాన్ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు అందించనున్న వైద్య సేవలను వార్డు వారిగా తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో మహిళల ప్రాధాన్యత ఎంతో ఉంటుందనీ అంతటి ప్రాధాన్యత కలిగిన మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుపడుతుందన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం స్వాస్థ్ నారి స్వశక్త్ పరివార్ కార్యక్రమం ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు పుట్టిన బిడ్డ నుండి అన్ని వయసుల మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు(మెడికల్ టెస్టు) జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో నిర్వహించి వైద్యం అందించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా బుధవారం దేశ ప్రధానమంత్రి వర్చువల్ గా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్కో రోజు ఒక్కో స్పెషలిస్ట్ వైద్యుడు వచ్చి మహిళలకు వైద్య పరీక్షలు చేసి చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సైతం విద్యా, వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి అన్ని వైద్య కేంద్రాలు, విద్యాలయాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో సైతం జిల్లా కలెక్టర్ , తనకు వచ్చే నిధులను విద్యా, వైద్య రంగాలకు వెచ్చించి అవసరమైన వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి ప్రత్యేక శ్రద్ధ పెట్టీ యూనియన్ బ్యాంక్ సహకారంతో రూ. 2.5 కోట్ల వ్యయంతో ఒక సిటీ స్కాన్ సెంటర్ ను మంజూరు చేసినట్లు తెలిపారు. అదే విధంగా మండలంలోని సోలీపూర్ గ్రామం అతి పెద్దదని, గ్రామానికి దగ్గరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేనందున 6 పడకల వైద్య ఆసుపత్రిని సోలీపూర్ లో ఏర్పాటు చేసేందుకు అనుమతి తీసుకోవడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులను గుర్తించి వైద్యం అందిస్తున్న స్వాస్థ్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రెగ్యులర్ గా అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జ్వరము జలుబు వంటి సాధారణ వైద్య చికిత్సలు జరుగుతుంటాయని కానీ ఈ 12 రోజులు మాత్రం మెడికల్ కళాశాల నుండి రోజుకో విభాగానికి సంబంధించిన ప్రొఫెసర్ వచ్చి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం చేస్తారని తెలిపారు. చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలతో పాటు అన్ని రకాల క్యాన్సర్, చెవి ముక్కు గొంతు, దంతాలు , టి.బి, మధుమేహం తదితర రకాల స్పెషలిస్ట్ వైద్యులు వచ్చి చికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు. అంతే కాకుండా ఇక్కడ వచ్చిన మహిళలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా హెల్త్ ప్రొఫైల్ ఇస్తారని చెప్పారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబరు 2 వరకు రోజువారీగా ఏ రోజున ఏ స్పెషలిస్ట్ వైద్యుడు రానున్నారో ముందుగానే ప్రజలకు తెలిసే విధంగా షెడ్యూల్ ను ప్రకటించి పత్రికల్లో సైతం వచ్చే విధంగా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు.

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు, డా. చైతన్య, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంగా రావు, సింగిల్ విండో డైరెక్టర్ సాయిచరణ్ రెడ్డి, ఇతర వైద్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ బోర్డు మెంబర్గా ఎన్నికైన శంకర్ గౌడ్ కు సన్మానం



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫోకస్ న్యూస్ సెప్టెంబర్17

శంకర్ గౌడ్ కు జపాన్ కరాటే అసోసియేషన్ వారు తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ బోర్డు మెంబర్ నియమించిన సందర్భంగా బుధవారంహోహో పూర్వ విద్యార్థుల మిత్రబృందం %వాంఎ%, 1983-84.బ్యాచ్హోబృందం వారు ఘనంగా శాలువ పూలదండలతో సన్మానించమై నది. ఈ సందర్భంగా మిత్ర బృందం అధ్యక్షులు గంట శివ్వయ్య, కార్యదర్శి తుమ్మల పల్లి పృధ్వీరాజు, కోశాధికారి పులుమామిడి వీరేషం, గాంధీగే రాజు,మరియు మిత్రునికి బోర్డు మెంబర్ గా నియమించిన రాపోల్ సుదర్శన్ సార్ గార్కి మిత్ర బృందం తరపున అభినందనలు శు భాకాంక్షలు తెలపడంమైనది. ఈ కార్యక్రమంలో మిత్రులు నర్సింగరావు. దయానంద్. రవీందర్ సంగమేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.

## శివశక్తి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫోకస్ న్యూస్ సెప్టెంబర్17.



శివశక్తి జిల్లా నూతన కమిటీని బుధవారం నాడు సంగారెడ్డి లోని శివశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సమన్వయకర్త సాయికుమార్ గౌడ్ సమక్షంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఠాకూర్ శివకుమార్ గౌడ్ ఉపాధ్యక్షులుగా శివాజీ శ్రీనివాస్. ప్రధానకార్యదర్శిగా చంద్రశేఖర్. కార్యదర్శులుగా వై సంగమేశ్వర్. సాయి కుమార్. రాజారాం. కోఆర్డినేటర్ గా పట్నం సురేష్. సలహాదారుడుగా సుభాష్ రాయి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ శివశక్తి సంగమ అభివృద్ధికి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామని తనపై నమ్మకం పై తో అధ్యక్షునిగాఅనుకోవడం పై సంతోషం వ్యక్తం చేస్తూ అందరికీ అందుబాటులో ఉండి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో శ్యామ్ రావు గారి ప్రతిపాదనలను సభ్యులందరూ ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివశక్తి జిల్లా కమిటీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.